## రామదాసు జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి



4


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

సోమవారం 03 ఫిబ్రవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# వసతి గృహాల్లో మెరుగైన సౌకర్యాలు...

- పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి...
- ప్రేరణ, భవిష్యత్తు మార్గదర్శక తరగతుల్లో ఎస్సీ అభివృద్ధి, ఉప సంచాలకులు కస్తాల



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం డివిజన్ స్థాయి 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు "ప్రేరణ మరియు భవిష్యత్తు మార్గదర్శక" తరగతులు ఆదివారం నిర్వహించారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, ఖమ్మం డివిజన్ పరిధిలో, వసతి గృహాలలో ఉంటూ పదో తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఖమ్మం నగరంలోని కవితా మెమోరియల్ డిగ్రీ కళాశాలలో "ప్రేరణ మరియు భవిష్యత్తు మార్గదర్శక తరగతులను" నిర్వహించటం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికిముఖ్యఅతిథిగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు కస్తాల సత్యనారాయణ హాజరయ్యారు. ముందుగా బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల అలంకరించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాలలో అందిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకొని, పదో తరగతి

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సానుకూలంగా మంత్రి పొంగులేటి

- జర్నలిస్టుల సాధకబాధకాలు తెలుసు
- జుజూబీ మాటలు నేను చెప్పను..
- ఖమ్మం రోల్ మోడల్‌గా ఉండేలా చూస్తా..
- ఎన్నికల కోడ్ ముగిశాక ప్రక్రియ ముందుకు
- కొందరు జర్నలిస్టులతో కమిటీ ఏర్పాటు

3






## కేంద్ర బడ్జెట్‌లో దళితులకు తీవ్ర అన్యాయం

5

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతం ఇప్పించండి

5

- వారి ఇతర సమస్యలు పరిష్కరించండి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఎస్. టి.ఎఫ్ నేత దేవరకొండ సైదులు వినతి



## జగత్ విజేత టీం ఇండియాకు మంత్రి పొంగులేటి అభినందనలు

- **ఫైనల్లో త్రిష ప్రదర్శన ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గర్వకారణమని ప్రశంస**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

మహిళల అండర్-19 టీ ట్వంటీ వరల్డ్ కప్ పోటీల్లో సౌత్ ఆఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో విజయం సాధించి జగత్ విజేతగా నిలిచిన మహిళల భారత జట్టుకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఫైనల్ మ్యాచ్ లోనూ అటు బ్యాటింగ్ .... ఇటు బౌలింగ్ లో రాణించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన భద్రాచలం క్రీడాకారిణి గొంగడి త్రిషను తన తరుపున తెలంగాణ ప్రభుత్వం తరుపున ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గర్వకారణమని ప్రశంసించారు.

## శివరామయ్య శాస్త్రి చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే కందాళ నివాళులు





**కూసుమంచి, కెరటం న్యూస్ ప్రతినిధి**

కూసుమంచి మండలం దేవులపల్లి శివరామయ్య శాస్త్రి కొద్దిరోజుల క్రితం మృతిచెందడం జరిగింది కావున పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి శాస్త్రి గారి నివాసానికి చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుమారులైన దేవులపల్లి శేషగిరి రావు మరియు రమణ గార్లని కుటుంబసభ్యులను పరామర్శిం చి తన ప్రగాఢ సానుభూతి కందాళ పరార్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య, మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, జిల్లా నాయకులు మల్లేడి వెంకన్న, మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, అగ్రేపల్లి ఉపేందర్, నాగయ్య సతీష్, కట్ల నాగేశ్వరావు, దమల కోటి, వడ్త్యా బాలకృష్ణ, వడ్త్యా సైదులు, ఉమేష్, పడిశాలగోపి, నూకల మల్లయ్య, దాసరి వెంకన్న, నాయకులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో మెరుగైన సౌకర్యాలు...

(మొదటిపేజీ తరువాయి..)



పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని, మీకు, మీ తల్లిదండ్రులకు, వసతి గృహ సంక్షేమ అధికారులకు మరియు డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకురావాలని, పబ్లిక్ పరీక్షల్లో 10 గ్రేడ్ పాయింట్లు సాధించిన విద్యార్థులకు డిపార్ట్మెంట్ పరంగా ఆర్థిక సహకారం అందిస్తామని, కార్పొరేట్ కళాశాల అడ్మిషన్లు ప్రాధాన్యత ఇప్పిస్తామని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా చకుముకి టాలెంట్ టెస్టులో జిల్లాలో మొదటి బహుమతి పొందిన బాలుర వసతి గృహం(బి), ఖమ్మం విద్యార్థి వై.హర్షవర్ధన్ ను సన్మానించారు. ఖమ్మం డివిజన్లోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు మొత్తం 169 మంది ఈ యొక్క కార్యక్రమానికి హాజరయ్యారు, ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆరు తరగతులు నిర్వహించటం జరిగింది అవి.హిందీ సబ్జెక్ట్, రెడ్డి భాస్కరరావు, గణితం షేక్ నాగుల్ మీరా, జీవశాస్త్రం రంజిత్ కుమార్, ఆంగ్లం శోభన్ బాబు, భౌతిక శాస్త్రం చంద్రశేఖర్, సైకాలజీ తాల్లూరి సృజన్ కుమార్ బోధిం



చారు.దఈ యొక్క కార్యక్రమంలో ఖమ్మం డివిజన్ సంక్షేమ అధికారి ఎండి.అబ్దుల్ రవూఫ్, వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోటపాటి రుక్మారావు, వసతి గృహ సంక్షేమ అధికారులు యం.ఝాన్సీ రాణి, కె.మురహరి, యన్.విజయ, జి.వినోదా, టీ.స్టాలిన్,వై.మల్లారెడ్డి, యస్.వెంకటరెడ్డి, యండి.సత్తార్, యం.కోమలి, అశ్రపున్నిషా బేగం, జి.వరలక్ష్మి, జి.శ్రీనివాస్, ఆర్.నాగరాజు, యం.శ్రీధర్, ఆర్.వోదేలు, టి.బాలకృష్ణ మరియు నాలుగో తరగతి సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగాన్ని బలోపేతం చెయ్యాలి:దొండపాటి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

దేశంలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన కీలకమైన వ్యవసాయ రంగానికి బడ్జెట్లో 50 శాతం నిధులు కేటాయించి మరింత పటిష్టవం తంగా బలోపేతం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు భాగం ప్రసాద్ లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డిమాండ్ చేశారు రాత్రి రఘునాథపాలెం మండలం పరికలపోడు తండా మల్లేపల్లి గ్రామాలలో బానోతు బద్రు మంకీ నాయక్ అధ్యక్షతన జరిగిన రైతు సంఘం గ్రామ శాఖ మహాసభలో ఆయన పాల్గొని ప్రసంగించారు వారు మాట్లాడుతూ అనేక కష్టనష్టాలతో లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర లేక తెచ్చిన అప్పులు తీరక రైతులు తీవ్రమైన ఇబ్బందులు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు స్వాతంత్రం వచ్చి సంవత్సరాలు



గడిచిన దేశంలో అన్నదాతల బతుకులు మాత్రం మారలేదు ఇప్పటికైనా ప్రభుత్వాలు వ్యవసాయ రంగాని కాపాడేందుకు సమగ్ర వ్యవసాయ పంటల మద్దతు ధర రుణమాఫీ చట్టం తీసుకొచ్చి దేశానికి దిక్కు సూచిక వ్యవసాయ రంగం నిలపాలని వారు ప్రభుత్వా లను డిమాండ్ చేశారు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి మిర్చి పంట పండించిన రైతులు మిర్చి పంట మార్కెట్లో దారుణంగా ధర పడిపోవటంతో మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే మిర్చి పంటకు కింటాకు 22 వేలు చొప్పున ధర కనిపించి మిర్చి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాలను వారు కోరారు చింత గుర్తి రెవెన్యూ పరిధిలో పరికల బోడు తండా మల్లేపల్లి గణేశ్వరం పలు గ్రామాల్లో ఉన్న భూమి సాగు చేసుకుంటూ పంటలు పండిస్తున్న రైతులకు పట్టా పుస్తకాలు రాని రైతులందరికీ పట్టా పుస్తకాలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు ఈ మహాసభలో మండల రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు బానోత్ రవి భాగం ప్రసాద్ శ్రీను మంకీ నాయక్ తదితరులు పాల్గొన్నారు మహాసభ ముందుగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జెండాను సీనియర్ నాయకులు మంకీ నాయక్ ఆవిష్కరించారు అనంతరం పరికల బోడు తండా రైతు సంఘం గ్రామ అధ్యక్షుడిగా ధరావత్ స్వామి ప్రధాన కార్యదర్శిగా బాణావతి భద్ర మల్లె పల్లి గ్రామశాఖ అధ్యక్షులుగా సురభి నాగేశ్వరరావు కార్యదర్శిగా సత్యనారాయణ లను పాటు పాటు కమిటీ సభ్యులను మహాసభలో ఎన్నుకున్నారు.

## బీఆర్ఎస్ నాయకుల నిర్బంధాన్ని ఖండిస్తున్నాం:మాజీ ఎంపీ నామ

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

సత్తుపల్లి మండలం మరియు టౌన్ బీఆర్ఎస్ నాయకులను ఎటువంటి కారణం లేకుండా పోలీసులు నిర్బంధించడం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో ఖండించారు. ఆదివారం ఉదయం నుండి అనేకమంది నాయకులను హఠాత్తుగా పోలీసులు అదుపులోకి



తీసుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించే నేతలను అకారణంగా అరెస్టు చేయడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేయడం తగదన్నారు. ఇదే ధోరణి కొనసాగితే ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని, నిర్బంధంలో ఉన్న నేతలను వెంటనే విడుదల చేయాలని మాజీ ఎంపీ నామ డిమాండ్ చేశారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సానుకూలంగా మంత్రి పొంగులేటి

- జర్నలిస్టుల సాధకబాధకాలు తెలుసు
- జుజుబీ మాటలు నేను చెప్పను..
- ఖమ్మం రోల్ మోడల్‌గా ఉండేలా చూస్తా..
- ఎన్నికల కోడ్ ముగిశాక ప్రక్రియ ముందుకు
- కొందరు జర్నలిస్టులతో కమిటీ ఏర్పాటు



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

జర్నలిస్టుల చిరకాల వాంఛ అయిన ఇళ్ల స్థలాలపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించారు. కోర్టు తీర్పు నేపథ్యంలో న్యాయప రంగా చిక్కులు లేకుండా... నిపుణుల సలహాతో ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పంపిణీ రోల్ మోడల్ గా ఉండేలా చేస్తామన్నారు. ఖమ్మంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆదివారం తనను కలిసి వినతిపత్రం ఇచ్చిన జర్నలిస్టులతో మంత్రి చర్చించారు. జుజుబి మాటలు చెప్పనని, ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉందని, కోడ్ పూర్తయ్యాక జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులతో చర్చించి తప్పకుండా నిర్ణయం తీసుకుందామన్నారు. జర్నలిస్టుల్లో చాలామంది పేదలు ఉన్నారు... వాళ్ల సాధక బాధకాలు నాకు తెలుసు కాబట్టి, ముందుగానే డబ్బులు కట్టించి.. కాలయాపన చేస్తూ మభ్యపెట్టే తీరు నాది కాదని స్పష్టం చేశారు. ఆకలితో అలమటించి, రూపాయి రూపాయి పోగేసుకునే ఏ ఒక్క జర్నలిస్టు డబ్బులు వృధా కావద్దని.. ఆ దిశగానే నా ప్రయత్నం ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. ఎలా వీలైతే అలా... నిపుణుల సూచన మేరకు ముందుకెళ్దా మన్నారు. ఏదో ఒక రకంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని స్పష్టం చేశారు. కొందరు కావాలనే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని, అటువంటివాటిని పట్టించుకోను, కాని జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్న చిత్తశుద్ధి తో వున్నానని స్పష్టం చేసారు కొంతమంది జర్నలిస్టు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసి ప్రతిపాదనలు సిద్ధం చేద్దాం అన్నారు. మంత్రిని కలిసిన వారిలో సీనియర్ జర్నలిస్టులు%ు%6 బ్యూరో సయ్యద్ ఖదీర్, నవ తెలంగాణ బ్యూరో కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, దిశ బ్యూరో సాగర్ దువ్వ, టీవీ 9 బ్యూరో నారాయణ, టీవీ 5 బ్యూరో నాగేశ్వర్ రావు, మహా టీవీ బ్యూరో రామకృష్ణ, జనం సాక్షి బ్యూరో కూరాకుల గోపి, ఇండియా టుడే బ్యూరో సంజీవరావు, మహా టీవీ బ్యూరో రామకృష్ణ, 6టీవీ బ్యూరో అయ్యప్ప, పీటీఐ నాగేశ్వర్ రావు, మహా టివి రామకృష్ణ, జనంసాక్షి స్టాఫర్ షేక్ సుభాన్, రాష్ట్రీయ సహారా మొహమ్మద్ ఇంతియాజ్, మున్సిఫ్ బ్యూరో రియాసతుల్లాహ్, అర్షీన్ , వీ5 కేవీ, నవతెలంగాణ రిపోర్టర్ గరిడేపల్లి వెంకటేశ్వర్లు, దిశ రిపోర్టర్ మూర్తి, జీ న్యూస్ రవి, జనంసాక్షి కనకరాజు, సేన నరేష్, ఉప్పలయ్య, లక్ష్మణ్, కెమెరామెన్లు యాకూబ్ పాష, షేక్ ఫయాజ్, అర్షద్, యూసుఫ్, జాకీర్, రంగా, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మతం పేరుతో దేశంలో చిచ్చు పెడుతున్న బీజేపీ: వై శ్రీకాంత్, వై విక్రమ్





ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

భారత దేశంలో మూడోవ సారి బీజేపీ అధికారంలోకి రావడంతో మతాల మధ్య చిచ్చు పెట్టడం వల్ల మతోన్మాదం పెరిగి దేశ అంతా అల్లకల్లోలం అవుతుంది అని సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ ఆరోపించారు. ఆదివారం మంచికంటి పంక్షన్ హాల్ లో సీపీఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ సమావేశం మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శ్రీకాంత్, విక్రమ్ మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ సిద్ధాంతము ప్రకారము మతాలు మధ్య రాజకీయ చిచ్చు పెట్టి దేశంలో అశాంతి వుండే విధంగా ఆర్ ఎస్ ఎస్ ప్రయత్నం చేస్తుంది అని ఆరోపించారు. బీజేపీ, ఆర్ ఎస్ ఎస్ ఈ రెండు కవలు పిల్లలు అని, ఆర్ ఎస్ ఎస్ ఆదేశాలు మేరకు మైనార్టీలపై బీజేపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా దాడులు చేయిస్తున్నా రు అని ఆరోపించారు. బిజెపి దేశంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం విపరీతంగా పెరిగింది అని ఆందోళన వ్యక్తం చేశారు. మనిషి ఏమి తినాలో, ఏ బట్టలు వేసుకోవాలో బిజెపి నేతలు చెప్పడం హాస్యాస్పదం గా ఉంది అన్నారు. హిందువులు పేరుతో మత రాజకీయాలు చేస్తూ హిందువులపై అదనపు ఆర్థిక భారాలు మోపడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రతి ఎన్నికల సమయంలో భావోద్వేగాలను రెచ్చగొట్టే పనిలో బిజెపి నేతలు వున్నారు అని విమర్శించా రు. ఒక పక్క నూతన ఆర్థిక విధానాలతో దేశం లో సంక్షోభం ఏర్పడింది అని, మరోవైపు ప్రజలు ఉద్యమాల్లోకి రాకుండా మతాన్ని ముందుకు తెచ్చి దేశ ప్రజలతో బిజెపి నేతలు ఆటలు ఆడుతున్నా రని ధ్వజమెత్తారు. రాబోయే కాలంలో బీజేపీ కి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను మరింతగా తీసుకుని వెళ్ళాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు డి.వీరబాబు, భద్రం, భుక్యా ఉపేంద్ర నాయక్, హుస్సేన్, ఏటా రాజేష్, మల్లికార్జున్ రెడ్డి, నకరేకంటి కుమారి, గుమ్మడి బిక్షం, ఎస్ కే బిబీ తదితరులు పాల్గొన్నారు.

# బాలుడిపై దాడిచేసిన మారు తండ్రి పవన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

ఖమ్మం 3 టౌన్, కెరటం న్యూస్

నెల్లూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో 10 సంవత్సరాల పసి బాలుడిని చిత్రహింసలు పెట్టిన మారు తండ్రి అయిన పవన్ ని కఠినంగా శిక్షించాలని సిపిఎం ఖమ్మం డివిజన్ నాయకులు షేక్ హిమామ్ పత్రికా ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం డివిజన్ నాయకులు షేక్ హిమామ్ మాట్లాడుతూ నిన్న వెలుగులోకి వచ్చిన నెల్లూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో 10 సంవత్సరాల బాలుడు నీ మారు తండ్రి అయిన పవన్ అనే వ్యక్తి బాలుడి తల్లి శారద అనే మహిళ తో పవన్ అనే వ్యక్తితో సహజీవనం సాగిస్తూ వాళ్ల సహజీవనానికి పిల్లల అడ్డుగా ఉన్నారని అక్రోషంతో పది సంవత్సరాల బాలుడిని మరియు బాలికని రోజు చిత్రహింసలకు గురి చేస్తున్నారని అదే



సందర్భంలో నిన్న అత్యంత కిరాతకంగా సెల్ఫోన్ రీఛార్జ్ వైరుతో ఒంటిమీద గాయాలు అయ్యేటట్లు అది చాలదు అన్నట్టుగా గాయాలపై మళ్ళీ కారం చల్లి తన ఆక్రోసాన్ని కోపాన్ని శాడిస్ట్ విధానాన్ని ఆ బాలుడు మీద తీర్చుకోవడం జరిగింది. ఇలాంటి వ్యక్తుల్ని సమాజంలో ఉండనివ్వకూడదు కావున వెంటనే పవన్ అనే వ్యక్తి పై చట్టరీత్యా చర్యలు తీసుకొని వెంటనే శిక్షపడేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మరల ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పత్రికా ప్రకటన ద్వారా డిమాండ్ చేసిన వారిలో సిపిఎం 3 నాయకులు యర్రా నగేష్, రంగు హనుమంత చారి, సారంగి పాపారావు, పెద్దోజు ఉపేంద్ర చారి, జంగం నగేష్, షేక్ మదార్, సుగ్గల హనుమంతరావు, తుపాకుల రామ, పొదిళ్ల రాఘవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి మండలం పలు కుటుంబాల్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ..





పాలేరు, కెరటం న్యూస్ ప్రతినిధి

కూసుమంచి మండలం ఆడపు వెంకన్న, కుటుంబానికి 5000 /- క్రిష్టపురం గ్రామ కాసర్ల వీరస్వామి కుటుంబానికి 10000 /-,అగ్రహారం కర్ల వెంకటేశ్వరరావు, మల్లెల వెంకయ్య చిన్న కుమారుడు కిరణ్ పలు కుటుంబాలను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పరామర్శించి వారి కుటుంబాన్ని మనో ధైర్యాన్ని కల్పించి నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన కందాళ ఉపేందర్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రజాప్రతినిధులు,మాజీ సర్పంచులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కందాళ చేయూత..

- తిరుపతమ్మ స్వాములు అన్నదాన కార్యక్రమానికి రూ. 50 వేలు ఆర్థిక సాయం అందించిన కందాళ





కూసుమంచి, కెరటం న్యూస్ ప్రతినిధి

కూసుమంచి మండలం ధర్మ తండా గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి వారి స్వాముల ఆహ్వాన మేరకు కందా ళ ఉపేందర్ రెడ్డి చేతులు మీదుగా అన్నదానం కార్యక్రమం నిర్వహించి 45 రోజుల నిమిత్తం పూజా ఖర్చులకు కందాళ ఉపేందర్ రెడ్డి రూ. 50వేల రూపాయిలు సహాయం అందించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య, మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ జిల్లా నాయకులు మల్లేడి వెంకన్న, మాజీ సర్పంచ్ కిషన్ నాయక్ గురు స్వాములు, రంగా, బానోత్ సురేష్ స్వామి, వద్యా బాలకృష్ణ, వద్యా సైదులు, ఉమేష్,పడిశాల గోపి,నూకల మల్లయ్య, దాసరి వెంకన్న, నారాయణ శంకరు, నాయకులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి బీఆర్ఎస్ నేతల నిర్బంధం సరికాదు...

- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

బీఆర్ఎస్ సత్తుపల్లి నియోజకవర్గ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు. పోలీసులు ఎటువంటి కారణం లేకుండా ఆదివారం తెల్లవారుజాము నుంచి బీఆర్ఎస్‌కు చెందిన పలువురు నాయకుల ఇళ్లలోకి వెళ్లి పోలీసులు అదుపులోకి తీసుకోవడం తీవ్ర అభ్యంతరకరమని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమను ఎందుకు అరెస్ట్ చేస్తున్నారు,ఎక్కడకు తీసుకెళ్తున్నారని నాయకులు అడిగిన ప్రశ్నలకు బదులివ్వకుండా తెలియని పోలీసులు వ్యవహరించడం తీవ్ర విచారకరమన్నారు. అక్రమంగా అదుపులోకి తీసుకున్న ఆత్మ కమిటీ మాజీ ఛైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణా రెడ్డి, నాయకులు వీరపనేని బాబి, అనిల్,గుండ్రు రఘు, రఫీ,మల్లూరు అంకమరాజు, పర్వతనేని వేణు,మాధురి మధు, కాలినేని వెంకటేశ్వరరావు, జానకి రామ్, మేకల నరసింహారావు తదితరులను వెంటనే విడిచిపెట్టాలని ఎంపీ రవిచంద్ర పోలీస్ అధికారులను డిమాండ్ చేశారు.

# న్యాయవాద సమస్యలు పరిష్కరిస్తా

- త్వరలో న్యాయవాద రక్షణ చట్టం
- అతి త్వరలోనే నూతన లీగల్ సెల్ కమిటీ నియామకం
- తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ మాట్లాడుతూ న్యాయవాద సమస్యలే ప్రధాన ఎజెండాగా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కృషి చేస్తుందని, ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న న్యాయవాదుల చిరకాల ఆకాంక్ష న్యాయవాద రక్షణ చట్టం త్వరలో ఆమోదం పొందుతుంద ని, ప్రభుత్వం ద్వారా నియామకం కానున్న అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, వివిధ పోస్టులను స్థానిక మంత్రుల సహకారంతో త్వరలోనే భర్తీ చేస్తామని, న్యాయవాదులకు ప్రస్తుతం ఉన్న హెల్త్ ఇన్సూరెన్స్ రెండు లక్షల నుండి 5 లక్షల వరకు పెంచేందుకు కృషి చేస్తానని, ప్రస్తుతం తెలంగాణ బార్ కౌన్సిల్ ఇస్తున్న డెత్ బెన్ఫిట్ నాలుగు లక్షల నుండి 10 లక్షలకు పెంచేందుకు కృషి చేస్తామని, 41 సిఆర్‌పిసి సవరణలు తీసుకువచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని, అర్హులైన న్యాయవాదులకు ఇంఢ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తామని, యువ న్యాయవాదులకు ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామన్నారు.గత ఆరు నెలల క్రితమే ఖమ్మం జిల్లాలో ఉన్న కాంగ్రెస్ లీగల్ సెల్ కమిటీ రద్దయిందని, త్వరలోనే భారీ ఎత్తున న్యాయవాదులతో సమావేశం ఏర్పాటు చేసి కొత్త కమిటీని ప్రకటిస్తామన్నారు. న్యాయవాద సమస్యలే ప్రధాన ఎజెండాగా పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందన్నారు. ఈ పాత్రికేయ సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ కన్వీనర్ సింగం జనార్దన్, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మలీదు నాగేశ్వరరావు, రావూరి నరసింహారావు, సీనియర్ న్యాయవాది బత్తుల బసవ పున్నయ్య, మాజీ బార్ అసోసియేషన్ సెక్రెటరీ మన్నెపల్లి బసవయ్య, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ కండే వెంకటేశ్వర్లు, ట్రెజరర్ ఇజ్జగాని శ్రీనివాసరావు, లైబ్రరీ కార్యదర్శి గోపి,సీనియర్ న్యాయవాది గోవిందరావు, అవుల అనురాధ, వెంకట్ నారాయణ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దోన్వాత్ వెంకీయ నాయక్, మోజెస్ క్రిస్టఫర్, పంబ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## గరికపాటి రాఘవయ్య, వెంకటరత్నమ్మ చిత్ర పటాలకు మాజీ మంత్రి పువ్వాడ నివాళులు



ఖమ్మం రూరల్, కెరటం న్యూస్ ప్రతినిధి

ఖమ్మం గరికపాటి వెంకట్ రావు, ఆంజనేయప్రసాద్ తల్లి వెంకటరత్నమ్మ, తండ్రి రాఘువయ్య ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఈ సందర్భంగా వారి కుమారులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## రామదాసు జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి

నేలకొండపల్లి, కెరటం న్యూస్

నేలకొండపల్లిలోని భక్తరామదాసు ధ్యాన మందిరంలో జరిగిన భక్త రామదాసు జయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఘన స్వాగతం పలికిన ఉత్సవ నిర్వాహకులు ఈ సందర్భంగా భక్త రామదాసు విగ్రహానికి పూలమాల వేసి.... శ్రీ సీతారామ చంద్రస్వామి స్వామి వార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భక్తరామదాసు రాముల వారి కోసం అనేక కష్టాలు పడి భద్రాచలంలో రామాలయం నిర్మించారు.. అలాంటి భక్త రామదాసు మన ప్రాంతంలో పుట్టడం మన అదృష్టం..ప్రతి సంవత్సరం రామదాసు జన్మస్థలం నేలకొండపల్లిలో జయంతి ఉత్సవాలను నిర్వాహకులు అత్యంత ఘనంగా జరుపుతున్నారు. అతి త్వరలోనే ప్రభుత్వం తరుపున



రూ. 2.65 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించి ధ్యాన మందిరం అభివృద్ధికి కావాల్సిన అన్ని సదుపాయాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇస్తున్నాను. ప్రతీ ఒక్కరూ గుర్తు పెట్టుకునేలా రామదాసు మందిరాన్ని అభివృద్ధి చేస్తాం.. భక్తరామదాసు రాముల వారి కోసం అనేక కష్టాలు పడి భద్రాచలంలో రామాలయం నిర్మించారు..

**అలాంటి భక్త రామదాసు మన ప్రాంతంలో పుట్టడం మన అదృష్టం**



ప్రతి సంవత్సరం రామదాసు జన్మస్థలం నేలకొండపల్లిలో జయంతి ఉత్సవాలను నిర్వాహకులు అత్యంత ఘనంగా జరుపుతున్నారు. అతి త్వరలోనే ప్రభుత్వం తరుపున రూ. 2.65 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించి ధ్యాన మందిరం అభివృద్ధికి కావాల్సిన అన్ని సదుపాయాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇస్తున్నాను.. ప్రతీ ఒక్కరూ గుర్తు పెట్టుకునేలా రామదాసు మందిరాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి పొంగులేటి అన్నారు.

## కొరిపల్లి శ్రీనివాస్‌కు సత్కారం



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఆదివారం తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహెచ్డీ రాష్ట్ర కమిటీ మరియు ఖమ్మం జిల్లా కమిటీ నాయకులు పడిశాల వెంకన్న ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు శ్రీనివాస్ గారి ఇంటికి వెళ్లి శాలువా కప్పి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసి మీరు మీ కూతురు "వేద సన్నిహిత తల్లిదండ్రులు వెంకయ్య వెంకటమ్మ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలు" అభినందనీయమని మీరు పేద ప్రజలకు సేవ చేయడం ఎంతో సంతోషం కలిగిస్తుందని ఇకపై మరిన్ని సేవలు చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కొండ వెంకట్ మాదిగ చెరుకుపల్లి చిన్న భద్రయ్య మాదిగ పోలే పొంగు పుల్లయ్య మాదిగ వెంకన్న తదితరులు పాల్గొన్నారు. వారికి కొరిపల్లి శ్రీనివాస్ గారు ధన్యవాదాలు తెలియజేశారు.

## దామళ్ల వెంకమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యేలు, ప్రముఖుల నివాళులు

- ఎమ్మెల్యేలు, వివేక్ వెంకట్ స్వామి, కేఆర్ నాగరాజు నివాళులు

కారేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి

మాల మహానాడు రాష్ట్ర కన్వీనర్ దామల్ల సర్వయ్య ,మాతృమూర్తి అయినా దామల్ల వెంకమ్మ దశదిన కర్మల్లో పాల్గొన్న చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకట్ స్వామి మరియు వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు మరియు రాష్ట్ర మాల మానాడు నాయకులు జాతీయ మాలమహానాడు నాయకులు హాజరై వెంకమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారిని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు .ఎమ్మెల్యే లు డాక్టర్ వివేక్ వెంకటస్వామి,కేఆర్ నాగరాజు .కుటుంబ సభ్యులు సర్వయ్య, వెంకన్న, రామారావు,సత్యం,లకు ధైర్యం కల్పించి న



మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య దింగాంబర్ కంబ్లీ,బూర్గుల వెంకటేశ్వర్లు రమేషు మహర్షి లక్ష్మీనారాయణ శంకరయ్య వివిధ కొప్పుల రమేష్, దేవయ్య , రాఘవేంద్ర, జర్నలిస్ట్ ఖదీర్, రమేష్, ముత్యం, వేణు, వెంకన్న, మధు, మాదుగుల శ్రీను,దయనాథ్, రాజశేఖర్, బాబూరావు, కిషన్,రాంచందర్, తాళ్లపల్లి రవి, హసన్,వెంకటేశ్వర్లు,రవి, జాకబ్, జయపాల్ ,డాక్టర్ శేషగిరి డాక్టర్ కృష్ణరావు, కనకయ్య, బలరాజ్,మురళీకృష్ణ ,కిరణ్ ,సుధాకర్, వరద



నర్సింహారావు, సైకాలజిస్ట్ శ్రీనువాస్,రావూరి శ్రీను,చంద్రం, జిల్లాల నుండి విచ్చేసిన మాల మహానాడు కన్వీనర్లు ,మరియు జిల్లా కన్వీనర్లు ,మండల కన్వీనర్లు ,మరియు వివిధ కుల సంఘాల నాయకులు మరియు బహుజన్ సమాజ్ పార్టీ ,ప్రజా సంఘాల నాయకులు ప్రముఖ డాక్టర్స్ ,పార్టీల నాయకులు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొని వెంకమ్మ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు తదితర రాష్ట్ర , జిల్లా ,మండల నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో దళితులకు తీవ్ర అన్యాయం

- **కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్**

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**




కేంద్ర ప్రభుత్వం తరుపున ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతా రామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దళితులకు తీవ్ర అన్యాయం జరిగిందని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యద ర్శి నందిపాటి మనోహర్ విమర్శించారు. ఆదివారం న స్థానిక నాయుడుపేట సెంటర్‌లో కెవిపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. అనంతరం కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన నిరసన సభలో మనోహర్ మాట్లాడుతూ పెరిగిననంత బడ్జెట్ సైజు దళితులకు వారి అభివృద్ధికి, సంక్షేమ పథకాలకు ఏమాత్రం పెరగలేదన్నారు. సామాజిక సాధికార అభివృద్ధికి నిధులు తక్కువగా కేటాయించిన ఘనత మనువాద మతోన్మాదులకు దక్కుతుందని ఆరోపించారు. ఎస్ సి కమీషన్ కి గతంలో 70.79 కోట్లు కేటాయిస్తే ఈ సంవత్సరం కేవలం 41 కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. మన రాష్ట్రంలో దళిత, గిరిజన బాధితులకు కోట్ల రూపాయలు బకాయిలు ఉందని, ఇప్పుడు ఈ బడ్జెట్‌లో ఇంకా తక్కువ బడ్జెట్ కేటాయించడం కులదురంకార చర్య తప్ప మరోకటి కాదన్నారు. ఉన్నత చదువులు చదివే విధ్యార్థులకు గతంలో 212 కోట్లు కేటాయిస్తే ఇప్పుడు 202 కోట్లు మాత్రమే కేటాయించారు. మన రాష్ట్రంలో లక్షల మంది విద్యార్థులకు స్కాలర్షిప్ లు రాక, పెరిగిన దరలకు అనుగుణంగా స్కాలర్షిప్ లు పెంచక చదువులు మానేసి ఉద్యోగాలు రాక ఇతర పనులు చూసుకుంటున్నారు. ఈ పాపం పాలకులది తప్ప మరోకరిది కాదని వారు దుయ్యబ ట్టారు. దేశంలో దళితులపై దుర్మార్గమైన దారుణమైన కులదురంకార దాడులు చేస్తున్నారని, కులవివక్ష విలయతాండవం చేస్తుందని, కులాంతర వివాహాలు చేసుకుంటే చంపేస్తున్నారని ఈ స్థితి ఎదురించే శక్తి రావాలంటే దేశంలో సామాజిక న్యాయం జరగాలని వారు పేర్కొన్నారు. ఈ విషయంపై అన్ని రాజకీయ పార్టీలు మాట్లాడుతున్నాయి. గతంలో 52 వేల కోట్లు కేటాయిస్తే ఇప్పుడు 46 వేల కోట్లకు తగ్గించారు. ఈ దుర్మార్గాన్ని తీవ్రంగా కెవిపిఎస్ ఖండిస్తుందని తెలిపారు. మోడీ అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీ అధికారంలోకి వచ్చాక సబ్ ప్లాన్ చట్టం ఏర్పాటుకు ఈ పదేళ్లు నుండి అమలు చెయ్యకపోవడం దుర్మార్గమైన దారుణమైన కులదురంకార చర్య. ఈ చర్యను సంఘం వ్యతిరేకిస్తుంది. ఈ చర్యకు వ్యతిరేకంగా దళితులను కదిలించి ఐక్య ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ పోరాటంలో దళితులు కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఆరెంపుల ఉప్పలయ్య, పగిడిపల్లి వెంకట్రావు, ఐద్వా జిల్లా నాయకురాలు నందిపాటి పావని, వెలుతూరి రామనాథం, మునగాల నాగయ్య, కత్తి మూర్తి రావు, పాత కోటి జీవన్, కష్టాల సతీష్, కష్టాల సునీల్, సంగం మహేష్, పాత కోటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీ20 ప్రపంచకప్‌లో టీమిండియా ఘన విజయం

- **మాజీ ఎంపీ నామ హర్షం**
- **గొంగిడి త్రిష ప్రతిభ తెలంగాణకు గర్వకారణం: -మాజీ ఎంపీ నామ**

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**




అండర్-19 మహిళల టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో టీమిండియా అద్భుతమైన విజయాన్ని సాధించడం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. భారత్ యువ క్రికెటర్లు ప్రదర్శించిన అసాధారణ ప్రతిభ, క్రీడాస్ఫూర్తి దేశానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఫైనల్ మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబరిచిన ఉమ్మడి ఖమ్మం జిల్లా భద్రాచలం వాసి గొంగిడి త్రిష అద్భుతంగా రాణించిందని, ఫైనల్ మ్యాచ్ లో 3 వికెట్స్ తీయడం తో పాటు 44 పరుగులు చేసిన ఆమె ప్రదర్శన మన తెలంగాణకు గర్వకారణమని నామ నాగేశ్వరరావు ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, అంతర్జాతీయ స్థాయిలో భారత మహిళా క్రికెట్‌ను మరింత ఎదిగించేందుకు త్రిష వంటి యువ క్రీడాకారిణులు ప్రేరణగా నిలుస్తారని అభిప్రాయపడ్డారు. భారత యువ మహిళా జట్టు వరుసగా రెండోసారి అండర్-19 వరల్డ్‌కప్‌ను కైవసం చేసుకోవడం యువ క్రీడాకారిణుల అంకితభావం, కోచింగ్ స్టాఫ్ కృషి, బీసీసీఐ సహాయ సహకారాలు ప్రశంసనీయమని నామ పేర్కొన్నారు. ఈ ఘన విజయం భారత క్రికెట్ అభివృద్ధిలో మైలురాయిగా నిలిచిపోతుందని, మహిళా క్రికెట్‌ను ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు మరింతగా ముందుకు రావాలని సూచించారు. యువ క్రీడాకారిణులకు మెరుగైన వనరులు, శిక్షణ అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు.

# వద్దిరాజు ఇంట కళ్యాణోత్సవం

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తమ్ముడు-మరదలు వద్దిరాజు పెద్ద వెంకన్న-పద్మావతిల ఏకైక కుమార్తె అఖిలాండేశ్వరి పెళ్లి ప్రణవం ఆర్.శ్రీనివాస్-శ్రీలతల ప్రథమ పుత్రుడు కైలాశ్‌తో అంగరంగ వైభవంగా జరిగింది. మహబూబాబాద్ పట్టణంలోని పీఎస్ఆర్ ఏసీ కన్వెన్షన్ హాలులో ఆదివారం ఉదయం జరిగిన ఈ పెళ్లికి వద్దిరాజు వంశస్తులు,వారి బంధుగణం, ప్రముఖులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు,మాజీ ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్,కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గంటా సంజీవరెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ మర్రి రంగారావు, బీఆర్ఎస్ నాయకులు పరకాల శ్రీనివాస్ రెడ్డి,ముత్యం వెంకన్న గౌడ్, కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్,అల్లం నాగేశ్వరరావు,రావుల మురళి,కూరెల్లి సతీష్, వేముల శ్రీనివాస్ రెడ్డి,కేసముద్రం లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మామిడి అశోక్, మహబూబాబాద్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ యాళ్ల మురళీధర్ రెడ్డిలు అక్షింతలు వేసి నూతన వధూవరులు అఖిలాండేశ్వరి-కైలాశ్‌లకు తమ ఆశీస్సులు అందజేశారు. వద్దిరాజు పెద్ద వెంకన్న మాతృమూర్తి కమలమ్మ,సమీప బంధువు గంగుల సుధాకర్,అన్నలు-వదినెలు వద్దిరాజు కిషన్-శశిరేఖ, వద్దిరాజు దేవేందర్-ఇందిర, వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ, వద్దిరాజు మోహన్ -వాసవి, తమ్ముడు-మరదలు వద్దిరాజు వెంకటేశ్వర్లు-ఉమా మహేశ్వరి,అక్క సంగిశెట్టి పద్మ,అక్క-బావ శీలం లక్ష్మీ-సత్యనారాయణ, జర్నలిస్టుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణలు అక్షింతలు వేసి నూతన వధూవరులు అఖిలాండేశ్వరి-కైలాశ్‌లను ఆశీర్వదించారు.అఖిలాండేశ్వరి అన్నలు-వదినెలు వద్దిరాజు శ్రీనివాస్,వద్దిరాజు నిఖిల్ చంద్ర-అనీల, వద్దిరాజు నాగరాజు-డాక్టర్ అర్చిత, అక్కలు-బావలు సునీత-డాక్టర్ జే.ఏన్.వెంకట్, మాధవి-విజయ్,అక్క డాక్టర్ గంగుల గంగాభవానిలు అక్షింతలు వేసి ఆమెతో పాటు వరుడు



కైలాశ్ ను ఆశీర్వదించారు.అలాగే,వద్దిరాజు ధీరజ్,వద్దిరాజు ప్రీతమ్, వద్దిరాజు గిరినందన్, డాక్టర్ జే.ఏన్.వెంకట్ కుమారుడు విశ్వంత్‌లు నూతన వధూవరులు అఖిలాండేశ్వరి-కైలాశ్‌లకు హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు. ప్రముఖ న్యాయవాదులు బర్మా చక్రపాణి,ఊసా రఘు, చెరుకూరి శేషగిరిరావు,మున్నూరుకాపు ప్రముఖులు పారా నాగేశ్వర్ రావు,ఆర్జేసీ కృష్ణ, నాడెం శాంతికుమార్,తోట రామారావు, రాపర్తి రాజా,నానబాల హరీష్ తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఎంపీ రవిచంద్ర అనుచరులు దాసరి రాహుల్ నాయుడు, బోయిన కార్తీక్,మద్దెల భానుప్రతాప్,బుల్లోజు నరేంద్రాచారి, ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు జర్నలిస్టులు నూతన వధూవరులు అఖిలాండేశ్వరి-కైలాశ్‌లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతం ఇప్పించండి

- **వారి ఇతర సమస్యలు పరిష్కరించండి**
- **డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఎస్. టి.ఎఫ్ నేత దేవరకొండ సైదులు వినతి**



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

ఎస్.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరకొండ సైదులు ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఆర్థిక మరియు ఇంధన శాఖ మాత్యులు భట్టి విక్రమార్కను వైరా మండలం లక్ష్మీపురంలో కలిసి విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతం ఇప్పించాలని, ఆర్థికేతర విషయాల పరిష్కారం చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వారి ప్రధాన డిమాండ్ అయిన పే స్కేల్ కొరకు వెంటనే సబ్ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ మహబూబ్ పాషా పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 5న నిరసన బ్యాడ్జీలతో నిరసన

- **ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ ప్రధాన కార్యదర్శి వివిఎస్ రావు పిలుపు**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను మార్పు చేస్తూ కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లుగా ప్రవేశ పెట్టడానికి నిరసనగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఫిబ్రవరి 5వ తేదీన జరగనున్న దేశ వ్యాప్త ఆందోళనలో ఆర్టీసీ కార్మికులూ భాగస్వాములు కావాలని,ఆరోజు ఆర్టీసీ కార్మికులందరూ నిరసన బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియు అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం ఖమ్మం లోని మంచికంటి సమావేశ మందిరంలో పగిళ్లపల్లి నరసింహారావు అధ్యక్షతన



ఏర్పాటైన ఖమ్మం డిపో జనరల్ బాడీ సమావేశంలో వజ్రాల శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రీజియన్ కార్యనిర్వాహక అధ్యక్షులు గుండు మాధవరావు,రీజనల్ ప్రచార కార్యదర్శి తోకల బాబు,ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ల రోశయ్య,కోశాధికారి డి.సరిత డిపో కమిటీ నాయకులు జి. వెంకటయ్య,మీసాల రవి,బుడిగెం శ్రీను,గౌస్ పాషా,వై.శ్రీను,వి.సురేష్, ఎండి.ఖమ్రుద్దీన్,బందెల వీరభద్రం సీనియర్ నాయకులు బుగ్గవీటి లింగమూర్తి,ఆకుతోట శ్రీనివాసరావు మందడపు కృష్ణ,ఆర్ఇవి కుమార్,సిహెచ్.వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

- గొంగడి త్రిష లాగ అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

**దుమ్ముగూడెం కెరటం న్యూస్**





ఏజెన్సీ ప్రాంత క్రీడాకారులు క్రికెట్ ఆటలో రాణించి భద్రాచలం క్రీడాకారిణి గొంగడి త్రిష వలె రాణించి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగి భద్రాచలం నియోజకవర్గానికి పేరు ప్రతిష్టలు తేవాలని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. దుమ్ముగూడెం మండలం యువత సమన్వయంతో దబ్బనూతుల గ్రామంలో ఏర్పాటు చేసిన క్రికెట్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ని ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. అనంతరం జరిగిన ప్రారంభ వేడుకల్లో ఆయన మాట్లాడుతూ మహిళల అండర్ 19 ప్రపంచకప్‌లో తిరుగులేని ప్రతిభ కనబరిచిన గొంగడి త్రిషని ఈ సందర్భం గా ఆయన ప్రశంసించారు. ఇలాంటి టోర్నమెంటులు యువత క్రీడల్లో ఎదగడానికి మెట్లు లాంటివని ఒక్కో మెట్టు ఒకో మెట్టు ఎక్కుతూ క్రీడాకారుడు ఎదగాలని అన్నారు. అనంతరం పలు క్రికెట్ టీమ్స్‌కి చెందిన లోగో టి షర్టులను ఆయన ఆవిష్కరించారు. ఈ టోర్నమెంట్‌కి మొదటి బహుమతి [30116]ని ఎమ్మెల్యే తెల్లంగారు మరియు రెండోవ బహుమతి [20116]ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తరపున అందజేయడం జరుగుతుందని నిర్వాహ కులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎటపాక మండల జడ్పిటిసి ఉబ్బా సుస్మిత మాజీ జడ్పిటిసి అన్ని సత్యనారా యణ మూర్తి ( సత్యాలు) కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు భీమవరపు వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు లంకా శ్రీనివాసరావు (అబ్బులు ) మాజీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వరరావు( శివాజీ ) నాయకులు కుంజా శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తెల్లం హరికృష్ణ బిఆర్ఎస్ మండల కన్వీనర్ కనితి రాముడు టోర్నమెంట్ నిర్వాహకులు తోట రమేష్ పీసోడిరాజు ప్రజాప్రతిని ధులు, నాయకులు, కార్యకర్తలు, మండలస్థాయి క్రీడాకారులు,స్థానిక యువత, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు కేంద్ర బడ్జెట్‌లో మొండి చెయ్యి



**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

కేంద్ర ప్రభుత్వం నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఉపాధి హామీ కూలీలకు మొండి చెయ్యి చూపిందని సిపిఐ ఎంఎల్ ప్రజా పందా అనుబంధ ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ( ఏఐపికేఎంఎస్) భద్రాచలం డివిజన్ కార్యదర్శి సాయన్న ఆరోపించారు. బడ్జెట్ పై కూలీల సమావేశంలో మాట్లాడిన ఆయన శ్రమ చేసే శ్రమజీవులకు ఉపాధి హామీ కూలీలకు కేంద్రం బడ్జెట్ లో నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. కార్పొరేటు శక్తులకు అనుకూలంగా కేటాయింపులు చేసిన కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ కూలీలకు అన్యాయం జరిగిందని అన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయడం కోసం కుటిల ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. లక్షలాదిమంది కూలీలకు పని కల్పించే కీలక ఈ పథకానికి ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆదివాసి ఎమ్మెల్యే అంటే అంత చిన్న చూపా

- ముత్యాలమ్మవారి ఆలయ కమిటీ తీరుపై మండిపడ్డ ఆదివాసి సంఘాలు

**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

దుమ్ముగూడెం గ్రామంలో ఫిబ్రవరి 3వ తేదీ నుండి ప్రారంభం కానున్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతర మహోత్సవములు పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అచ్చు వేయించిన జాతర కార్యక్రమాల వివరాలు సాంస్కృతిక కార్యక్రమాల వివరాలు కార్యక్రమాలకు విరాళాలు అందించిన ప్రముఖుల వివరాలు ఫోటోలను జాతర వివరాలు పుస్తకంలో ముద్రించిన ఆలయ కమిటీ ఆదివాసి బిడ్డ దుమ్ముగూడెం మండల వాసి ప్రముఖ వైద్యులు భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఫోటోని గాని పేరుని గాని ఆ పుస్తకంలో అచ్చు వేయకపోవడాన్ని ఆదివాసి సంఘాలు పలు రాజకీయ పార్టీ నాయకులు తీవ్రంగా తప్పుపట్టారు. ఆదివాసి ఎమ్మెల్యే అంటే అంత చిన్న చూపా అని ఆలయ కమిటీ వైఖరిని ఖండించారు. అదే గిరిజనేతర మంత్రి, ఎమ్మెల్యే అయితే ఆలయ కమిటీ ఆయనకు బ్రహ్మరదం పట్టేదని గిరిజన చట్టాలను ఎలాగో గౌరవించడం లేదు కనీసం గిరిజన ప్రజాప్రతినిధులలైన గౌరవించరా అని వారు ప్రశ్నించారు. నిజానికి దుమ్ముగూడెం లో గిరిజనేతరులు జాతరను నిర్వహిస్తున్నా ఈ జాతరకి హాజరయ్యే ప్రజలు భక్తులు అనేక రకాల సహాయ సహకారాలు అందించేది మాత్రం అధికంగా గిరిజనలే ఉంటారని అలాంటిది ఓ ఆదివాసి ఎమ్మెల్యేని ఆలయ కమిటీ విస్మరించడం అంటే గిరిజన సమాజాన్ని అవమానించడమేనని దుయ్యబట్టారు. ఆదివాసుల జాతరలకు ఇలవేల్పుల జాతరలకు గిరిజనేతరణ మంత్రులు ప్రజా ప్రతినిధులు అధికారులు పలువురు ప్రముఖులు హాజరైన సందర్భంలో ఆదివాసీలు వారికి అపూర్వ స్వాగతం పలకడమే కాక వారిని అక్కున చేర్చుకుని సకల మర్యాదలు చేపట్టి గౌరవిస్తారని కులం మతం ప్రాంతం రాజకీయ పార్టీ ఇలాంటి బేధాలు చూడకుండా ప్రేమను పంచే గిరిజనుల పట్ల గిరిజన ప్రజా ప్రతినిధుల పట్ల ఆలయ కమిటీ వ్యవహరించిన తీరు పూర్తిగా ఆక్షేపనీయమని ఆదివాసి సంఘాల నాయకులు మండిపడ్డారు. గిరిజన ఎమ్మెల్యేని విస్మరించిన జాతర కమిటీ ఆదివాసి గిరిజన గ్రామాలలో జాతర కోసం జీపులతో తిరిగి ప్రచారం చేయడం దేనికని వాపోయారు. ఆధునిక యుగంలో కూడా ఇంకా ఆదివాసీ గిరిజనులను అవమానించడం దూరం పెట్టడం విస్మరించడం అంటే సభ్య సమాజానికి ఏమి మెసేజ్ ఇస్తున్నట్లు అని అన్నారు. ఇదే కాక జాతర నిమిత్తం ఇటీవల మూడు రోజుల క్రితం అమ్మవారి ఆలయ ఆవరణలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశానికి గిరిజనులనే చిన్న చూపుతో కొందరి విలేకరులను ఆహ్వానించినట్టు తెలిసిందని ఈ ద్వారని మంచిది కాదని వార్తలు రాసేది ఎవరైనా ఏ కులమైన ఏ మతమైనా విలేకరులు విలేకరులేనని ఈ తారతమ్యాలను చూపించడం విజ్ఞత అనిపించుకోదని ఈ వైఖరిని ఆలయ కమిటీ విడనాడాలని ఆదివాసి సంఘాల నాయకులు అన్నారు. ఈ ఖండన చేసిన వారిలో ఆదివాసి సేన భద్రాచలం డివిజన్ కన్వీనర్ కోర్స నరేష్, కొత్తపల్లి ఆదివాసి పటేల్ రేసు ఆదినారాయణ మూర్తి, ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షులు సోంది మల్లు దొర తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కొమరం దామోదర్ రావు ఆదివాసి సేన జిల్లా మహిళా విభాగం నాయకులు వాగే రాజేశ్వరి తదితరులు ఉన్నారు.

# తెలంగాణా ప్రజలను నిరాశ పరిచిన కేంద్ర బడ్జెట్ : బిఆర్ఎస్




**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

కేంద్ర బిజెపి ప్రభుత్వం 2025 26 సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ రాష్ట్ర ప్రజలను నిరాశపరిచిందని టిఆర్ఎస్ పార్టీ దుమ్ముగూడెం మండల ఆరోపించి ంది. కేంద్రబడ్జెట్ పై జరిగిన ఆ పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమీక్ష సమావేశంలో పార్టీ మండల కన్వీనర్ కోకన్వీనర్ కణితి రాముడు. ఎండి జానిపాషా లు మాట్లాడుతూ బడ్జెట్పై ఆవేదన వ్యక్తం చేశారు. విభజన సమయంలో రాష్ట్రానికి రావలసిన నిధులు సైతం ఇవ్వకపోగా ప్రాజెక్టులకు రావలసిన జాతీయ హెూదాను సైతం మరిచారని, కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎన్నిక లు జరిగే రాష్ట్రాలకు మాత్రమే అధిక నిధులు కేటాయించి తెలంగాణా లాంటి అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలను అనగదొక్కే విధంగా కేంద్రబడ్జెట్ ఉన్నదని ఆరోపించారు. తెలంగాణా ప్రజలను మరోమారు వంఛనకు గురిచేసిందని అన్నారు బిజెపికి 8మంది పార్లమెంట్ సభ్యులు వుండి కూడా బడ్జెట్ లో ఒక్కరూపాయి కూడా రాష్ట్రాయనికి ఐప్పించుకోలేక పోవటం శోచనీయ మని అన్నారు. ఈకార్యక్రమంలో దుమ్మగూడెం మాజీ ఎంపీపీ.పార్టీ సీనియర్ నాయకురాలు రేసు లక్ష్మి. మాజీ సర్పంచ్ భూక్య చందు, నాయకులు వాగే వెంకటేశ్వరావు. దామెర్ల శ్రీనివాసరావు. పార్టీ నాయకులు బాణోత్ నగేష్.వాగే కృష్ణ.కుమ్మరికుంట్ల సూర్య.బి లక్ష్మణ్ రావు.తంతరపల్లి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.